# పరతత్త్వ పరిశోధన

(32 బ్రహ్మవిద్యలు)


రచయితలు

**విద్యావిశారద**

**ఉ.వే.శ్రీమాన్ కిళాంబి కృష్ణమాచార్యులు**

పూర్వ ప్రధానాచార్యులు

జూనియర్ కళాశాల, జనగామ, వరంగల్లు జిల్లా

కవికిశోర

**ఉ.వే. శ్రీమాన్ మరింగంటి సీతారామాచార్యులు**

తెలుగుపండితులు (రిటైర్డ్)

జూనియర్ కళాశాల, కల్లూరు, ఖమ్మంజిల్లా



**ఎమెస్కో**

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| | తొలిపలుకులు | 19 |
| 1. | సాధనావశ్యకత | 23 |
| 2. | నారాయణుడే పరతత్త్వము | 31 |
| 3. | 32 బ్రహ్మవిద్యలు | 35 |
| 4. | సర్వావతారములకు గని శ్రీమన్నారాయణుడే! | 100 |
| 5. | ఏకవింశత్యవతారములు | 104 |
| 6. | దశావతారములు | 106 |
| 7. | ఏకేశ్వరారాధన | 130 |
| 8. | భక్తిప్రపత్తులు | 132 |
| 9. | నవవిధభక్తులు | 135 |
| 10. | అర్థపంచక జ్ఞానము | 137 |
| 11. | ఆచార్యులు – వారి శ్రీసూక్తులు | 147 |
| 12. | రామానుజవార్తా సంగ్రహము | 166 |
| 13. | ఆళ్వార్ల తిరునక్షత్ర శ్లోకములు | 168 |

| | | |
|---|---|---|
| 14. | రహస్య త్రయము | 171 |
| 15. | పరతత్త్వనిర్ణయము | 203 |
| 16. | అర్చిరాదిమార్గము | 207 |
| 17. | ఇంతటి యోగ్యత మనకే విధముగా లభించును? | 212 |
| 18. | భగవదారాధన | 214 |
| 19. | ఉపనిషన్మహావాక్యములు | 220 |

# పరతత్త్వ పరిశోధన

## 1. సాధనావశ్యకత

మానవుడు సంపాదింప వలసిన పురుషార్థములు నాలుగు. అవి ధర్మ అర్థ కామ మోక్షములు – వానిలో మోక్షము పరమపురుషార్థము. పరతత్త్వమగు పరమాత్మను బరిశోధించి తెలిసికొని అతని జేరుటయే కదా మోక్షము! ఆ మోక్షమును సాధించుటకై ఒక శిష్యుడు తన యాచార్యు నడుగుచున్నాడు.

ప్రపంచములోని యే విషయాలను తెలిసికోవలెనన్నను, ప్రపంచమున కే విషయాల నందింపవలెనన్నను మనకు మనస్సు మొదలగు నింద్రియములేకదా సాధనసామగ్రి! ఈ మనస్సు మొదలైన యింద్రియములను ప్రేరేపించున దెవరు స్వామీ?

"కేనేషితం పతతి ప్రేషితం మనః?" (కే ॥ ఉ)

ఇత్యాదిగా శిష్యుడడిగెను. ఆచార్యుడు "నాయనా! నీవు పరమాత్మను దెలిసికొనుట కనుకూలమైన యా కీలక మేదో కనిపెట్టి పట్టుకొంద మనుకొనుచున్నావు కాబోలు. మంచిది, ఆ మనస్సు మొదలైన యింద్రియములకు శక్తి – ప్రేరకుడునైనవాడే పరమాత్మ. కాని ఆ మనస్సు మొదలైన వానిద్వారా ఆలోచింపబడు కనబడు వినబడు విషయము లేవియు భగవంతుడు కాజాలడు. అయితే కనబడు వినబడు ఊహింప బడు విషయములను భగవంతుడని ఆరాధింతురేమి? అని యందువేమో, అవి పరమాత్మనుదెలుపు సాధనములే. కాని పరమాత్మ కావు.

"యన్మనసా న మనుతే, యేనాహు ర్మనో మతమ్ ।
తదేవ బ్రహ్మ త్వం విద్ధి, నేదం య దిద ముపాసతే ॥"

(కేనోపనిషత్తు)